ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH

Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126

Regd. H. 309

ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1971 ఏప్రిల్ 1 నుంచి

క్యాజువల్ 249 సెం. మీ. వరకు సెం. మీ	రు	4-00
కంట్రాక్టు 250 సెం. మీ 12 నెలలకు		3-00
కంపెనీ టెండర్లు, కోర్టు నోటీసులు		5-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు సెం. మీ.	రు	4-00
ప్యానల్స్, క్యాజువల్	రు	30/-
కంట్రాక్టు 120 ప్యానల్స్ 12 నెలలు	రు.	25/-

(సర్‌ఛార్జి 10% అదనం)
వివరాలకు : అడ్వర్‌టైజ్‌మెంటు మేనేజర్

వర్షి చుటకలవిగాని రకాలు
చీరెలు
ధర్మవరం * బనారసు * కంచి * లక్నో
ఎంబ్రాయిడరీ చిందెడ్ షిఫాన్
బూల్‌చంద్ అండ్ కంపెనీ
అబిడ్స్ హైదరాబాద్ ఫోన్ 36233
(Khan & Sons)

పంపుటి : 13 సంచిక 262 * సికింద్రాబాద్ 16—7—1973 సోమవారం * 4 పేజీలు : 14 పైసలు

అహమదాబాద్‌లో ధాన్యం, నూనె దుకాణాల లూటీ, దహనకాండ

పోలీసుకాల్పులలో ముగ్గురి మృతి: నగరమంతటా కర్ఫ్యూ విధింపు

అహమదాబాద్ జూలై 15 (యు ఎన్ ఐ)

అహమదాబాద్‌లో నిన్న అర్ధరాత్రి కొన్ని ప్రాంతాలలో విధించిన కర్ఫ్యూను మరి 24 గంటలు పొడిగించగా, లూటీలు, గృహదహనాలు నేటి రాత్రి ఇతర ప్రాంతాలకు వ్యాపించాయి ప్రాకారంలో నగర భాగాలలోనేకాక మిగిలినచోట్ల కూడా నేటిరాత్రి నుండికర్ఫ్యూ విధించారు.

నగర పహారం వెలుపల ఉన్న సరాస్‌పూర్‌లో రాత్రి 9 గంటలప్పుడు పశా సమూహం వెంటరిగి కొన్ని దుకాణాలు లూటీ చేస్తుండి ఒక పోలీ స్టేషనుతో ధ్వంసం చేశారు

కొద్దిసేపటి పరిసర ప్రాంతాలకు కలిగాలు వ్యాపించాయి ఐలియాల్పిన అనేచోట ఒక షాపును దోచుకొని దానికి నిప్పుఅంటించారు

సరాస్‌పూర్ రోడ్డుపై చేతి బాంబును ఎవరో విసరారు, ఎవరికీ హానికలుగలేదు ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు

నేటి మధ్యాహ్నం కొద్దిసేపు కర్ఫ్యూ సడలించగా చెదురుమదురుగా లూటీలు దహనకాండ చెలరేగడంతో కర్ఫ్యూ పొడిగిసూ అధికారులు ఉత్తర్వు జారీచేశారు.

పరిస్థితి అదుపులోకి తిసుకురావడానికి కఠిన చర్యలు గైకొనవలసిందిగా పోలీసులకు ఆదేశాలు జారీ అయినవి నగర మంతటా సాయుధ పోలీసులు గస్తీ తిరుగుతున్నారు నగరంలోకి ప్రవేశమార్గాలన్నీ మూసివేశారు.

కాంగ్రెస్‌లో అంతఃకలహాలను అణిచివేయడానికై అహమదాబాద్ నగర యువక సమితి అధ్వర్యాన నిన్నరాత్రి ఒక బహిరంగసభ జరిగింది సభ ముగియడంతోనే వారిలో పలువురు సమీప లోని దుకాణాలను లూటీచేసి తగలబెట్టడం పారంభించారు

నిన్నరాత్రి కాల్పులలో దౌర్జన్య సంఘటనలో మరణించినవారి సంఖ్య 8కు పెరిగింది

ముఖ్యమంత్రి శ్రీఘనశ్యామ్ ఓరూకల్లో లిత పాంతాలలో స్వయంగా పర్యటించారు ఈ సంఘటనలు ముందుగా వేసుకొన్న పథకం ప్రకారం జరిగినవికావని అయన విలేకరులతో అన్నారు

ఆహారపదార్థాల కొరతతోసహా పెక్కు సమస్యలవల ఉద్రిక్తతనెలకొని ఉన్నదని, సంఘవ్యతిరేక శక్తులు దానిని ఉపయోగించుకోవడానికి యత్నించాయని అయన అన్నారు

11 చోట్ల కాల్పులు

11 సందర్భాలలో మొత్తం 42 రౌండు పోలీసులు కాల్చారని అల్లరి మూకలను చెదరగొట్టడానికి పెక్కు బాష్పవాయుగోళాలు పయోగి చారని శ్రీ ఓరూ వివరించారు క్షతిపోట్లకు ఒకరు గురి అయినట్లు పోలీసులు తువపరచారు

17 దుకాణాలు లూటీ జరిగిందనీ 15 దుకాణాలు దగ్ధమైనాయనీ అధికారులు తెలి

(మిగతా 2వ పేజీలో)

తిరిగి గోదావరి వరదలు

కాజీపేట, జూలై 15 (పి. టి ఐ)

ఈవారంలో రెండవసారి గోదావరినది ప్రొంగుతున్నది ధవళేశ్వరం ఆనకట్ట వద్ద గతరాత్రి ఆడుగులకు తగ్గిన వరదనీటిమట్టం తిరిగి పెరుగుతున్నది నేడు సాయంత్రం 6 గంటలవరకు గోదావరి నీటిమట్టం 8-30అడుగులకు పెరిగినది అనగా 24 గంటలలో రెండు అడుగులు పెరిగినది

గోదావరి రైల్వే బ్రిడ్జివద్ద నీటిమట్టం 52-8 అడుగులున్నది. వరదనీరు పెరుగుతున్నందున కూనవరం, భద్రాచలం మొదలగు స్థలాలకు మోటారు లాంచీ సర్వీసును ఆపివేశారు.

ప్రపంచకోర్టు నుండి కేసు ఉపసంహరణకు పాకిస్తాన్ నిర్ణయం

న్యూఢిల్లీ, జూలై 15 (యు ఎన్.ఐ)

యుద్ధఖైదీల విడుదల సందర్భంగా 195 మంది పాకిస్తానీ యుద్ధఖైదీలను భారతదేశం నుండి బంగ్లాదేశ్‌కు బదిలీచేయకుండా ఇంజంక్షన్ ఇవ్వాలని ప్రపంచకోర్టులో పెట్టుకున్న దరఖాస్తును, పాకిస్తాన్ ఉపసంహరించుకుంటున్నది

పాకిస్తాన్‌కు ఇంజంక్షన్ ఇవ్వడానికి ప్రపంచ కోర్టు తిరస్కరించిన విషయం పాఠకులకు విదితమే

భారత-పాకిస్తాన్‌లు పరస్పరం చర్చలు జరపడానికి అంగీకరించినందున, తాత్కాలిక ఇంజంక్షన్‌కోసం పెట్టుకున్న తన దరఖాస్తును కోర్టువారు పరిశీలించ నవసరంలేదని పాకిస్తాన్ ప్రపంచ కోర్టుకు తెలిపిందని పాక్ రేడియో ప్రకటించింది.

తిరిగి గోదావరి వరదలు

కాజీపేట, జూలై 15 (పి. టి ఐ

ఈవారంలో రెండవసారి గోదావరినది ప్రొంగుతున్నది ధవళేశ్వరం ఆనకట్ట వద్ద గతరాత్రి ఆడుగులకు తగ్గిన వరదనీటిమట్టం తిరిగి పెరుగుతున్నది నేడు సాయంత్రం 6 గంటలవరకు గోదావరి నీటిమట్టం 8-30అడుగులకు పెరిగినది అనగా 24 గంటలలో రెండు అడుగులు పెరిగినది

గోదావరి రైల్వే బ్రిడ్జివద్ద నీటిమట్టం 52-8 అడుగులున్నది. వరదనీరు పెరుగుతున్నందున కూనవరం, భద్రాచలం మొదలగు స్థలాలకు మోటారు లాంచీ సర్వీసును ఆపివేశారు.

కామరాజ్ 70వ జన్మదినం

మద్రాసు, జూలై 15 (యుఎన్ఐ)

నేడు శ్రీకామరాజ్ 70వ జన్మదినోత్సవం

ఈ సందర్భంలో ఆయనకు పదాని శ్రీమతి ఇందిరతోసహా అనేకమంది శుభాకాంక్షల సందేశాలను పంపారు.

నూనె-సహజవాయువుల కమిషన్ ఉద్యోగులకు జీతాల హెచ్చింపు

న్యూఢిల్లీ, జూలై 15 (పి టి ఐ

నూనె-సహజవాయువుల కమిషన్ ఉద్యోగులు 19 వేల మందికి గత సంవత్సరం ఏప్రిల్ ఒకటవతేదీ నుండి అమలులోకి వచ్చే విధంగా కమిషన్ యాజమాన్యానికి, సిబ్బందికి మధ్యఒప్పందం కుదిరి ది

గూఢచర్యల నేరంపై ఈజిప్షియన్ సుందరికి మరణశిక్ష

లీడ్స్, జూలై 15 (ఎ పి)

అందాల రాశి అనదగిన ఈజిప్టు యువతి హిదా ఇజ్జాయిల్ తరఫున గూఢచారి చర్యలు జరిగించిన ఆరోపణ పై రహస్య విచారణ అనంతరం ఆమెకు మరణశిక్ష విధించినట్టు స్థానికవారపత్రిక నిన్న ప్రకటించినది

ఆ యువతి పేమించిన కర్నల్ వరూక్ అనే సైనిక ఇంజనీర్‌కు కూడా మరణశిక్ష విధించారు

హిదా గూఢచారి కార్యకలాపాలు సాగిసున్న సంగతి చాలా యాదృచ్ఛికంగా రహస్య పోలీసుల దృష్టికి వచ్చినది హిదా ప్రియుని చిరునామాకు వచ్చిన ఒక ఉత్తరంపై చాలా ఆకర్షణీయంగా ఉన్న ఫ్రెంచి తపాలా బిళ్ళను కైరో పోస్టాఫీసులో ఒక ఉద్యోగి ఊడతీశాడు ఉపాలబిళ్ళ అంటించినచోట ఉన్న నలుపు మరక అనుమానం రేకెత్తించినది దానిని పరీక్షించగా అది సంకేత పరిభాషతో కూడిన మైక్రోఫిల్మ్ అని తనిపెట్టారు ఈజిప్టులోని విదేశ స్థావరాలకు సంబంధించిన వివరాలను తెలియచెయ్యాలని ఆ సంకేతం కోరుతున్నది

దానితో ఈజిప్టుఅధికారులు దర్యాప్తు ప్రారంభించారు

వనస్పతిధర మరి 75 పైసలు హెచ్చింపు

న్యూఢిల్లీ, జూలై 15 (పి టి ఐ)

వనస్పతిధర కిలోకు 75 పైసల వంతున అన్ని మార్కెటులలో తిరిగి హెచ్చించాడు కొత్తధర రేపటినుండి అమలులోకి వస్తుందని అధికార ప్రకటన పేర్కొంటున్నది

వనస్పతి ఉత్పత్తిలో ఉపయోగించే నూనెల ధరలు పెరిగినందున ఈ హెచ్చింపు అవశ్యకమైనట్టు అధికార ప్రకటన పేర్కొంటున్నది దక్షిణమండల రాష్ట్రాలలోవనస్పతి కిలో డబ్బా 8రూపాయల 69 పైసలు విడిగా 7 రూపాయల 94 పైసలకు విక్రయిస్తారు

బీహార్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ పునర్నిర్మాణం

పాట్నా, జూలై 15 (యు ఎన్ ఐ)

బీహార్ ముఖ్యమంత్రి కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీనాయకుడయిన అబ్దుల్ గఫూర్ పార్టీ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ కార్యవర్గాన్ని పార్టీకార్యాలయాన్ని పునర్నిర్మించారు

బీహార్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ పధాన కార్యదర్శిగా శ్రీ కాంత్ ఝాను ఛీఫ్విప్‌గా భీష్మప్రసాద్‌ను ఆయన నియమించారు

రాష్ట్రంలో ప్రజాప్రభుత్వ పునరుద్ధరణకు వేర్పాటు కాంగ్రెసు వాదుల విముఖత

శాశ్వత పరిష్కారం ప్రధానమని శ్రీశైలంచర్చల అనంతరం కృష్ణమూర్తినాయుడు ప్రకటన

హైదరాబాదు జూలై 15 (పి టి ఐ; యు ఎన్ ఐ)

ప్రత్యేకాంధ్ర రాష్ట్రవాదులైన కాంగ్రెస్ నాయకులు నిన్న రాత్రి శ్రీశైలంలో శ్రీ బ్రహ్మానందరెడ్డితో జరిపిన చర్చలలో తామిదివరకే ప్రకటించిన దానికి మించి ఇప్పుడు చెప్పగలిగిన దేమీలేదని స్పష్టం చేసినట్టు తెలుసున్నది.

తాము రాష్ట్రీయజనతో కోరుతున్నాము ప్రధానమైన పతిపాదనలేవైనా కేంద్రమూడిసే ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ కార్యాచరణ సమితి సర్వసభ్య సమావేశానికి నివేదిస్తాము అని వారు లోగడ ప్రకటించారు అదే మాట వారు శ్రీ బ్రహ్మానందరెడ్డికి కూడా చెప్పారు

కృష్ణానదీతీరంలోగల శ్రీశైక్షేత్రలో ఈ చర్చలు జరిగినవి

ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ కార్యాచరణ సమితి అధ్యక్షుడు శ్రీ బి వి సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీ పి జనిరెడ్డి పధాన కార్యదర్శి శ్రీ వి కృష్ణమూర్తి నాయుడు కోశాధికారి శ్రీ సి హెచ్ వి పి మూర్తిరాజు చర్చలలో పాల్గొన్నారు

ఢిల్లీనుండి జూలై 12న హైదరాబాదు వచ్చిన శ్రీ బ్రహ్మానందరెడ్డి నిన్నకారులో శ్రీశైలం వెళ్ళారు ఆయన వెనకాలే శ్రీయుతులు జనిరెడ్డి కృష్ణమూర్తినాయుడు మూర్తిరాజు బయల్దేరారు శ్రీ బి వి సుబ్బారెడ్డి తమ స్వగ్రామం తోయిలకు చేరుకుండి శ్రీశైలం చేరుకున్నారు

నిన్నరాత్రి రెండు గంటలపాటుచర్చలు జరిగినవి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు ఉదయం హైదరాబాదుకు తిరిగి రావడానికి ముందు శ్రద్ధిసేపు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు నాయకులను కలుసుకొన్నారు

వివిధ దృక్పథాలు గల కాంగ్రెసు నాయకులతో చర్చలు జరుపుతున్న శ్రీ బ్రహ్మానందరెడ్డి పట్టుదల వైఖరి విడనాడాలని విజ్ఞప్తి చేసున్నారు

ఇవాళ మధ్యాహ్నం ఇక్కడికి చేరుకున్న తరువాత పత్రికా విలేకరులు కలుసుకోగా "సమస్యను గురించి చర్చించినామని" మాత్రమే అన్నారు

చర్చల పతితమును గురించి పశ్నించగా ముందుగా నేనిర్ణయానికి రాదలుకోలేదని సమాధానం చెప్పినారు తామూ కేంద్రం అందరూ ఒక శాశ్వతపరిష్కారమును రూపొందించడానికి ఆసక్తి కలిగి ఉన్నాము అని ఆయన అన్నారు

శ్రీశైలం నుండి ఇక్కడికి చేరుకున్న వెనువెంటనే ఉభయ ప్రాంతాలకు చెందిన కాంగ్రెసు వాదులతో తన సమాలోచనలు కొనసాగించినారు

ఆయనను ఇవాళ కలుసుకున్న వారిలో తెలంగాణాకు చెందిన యువజన విద్యార్థి నాయకులు కూడా ఉన్నారు

జూలై 18న ఆయన ఢిల్లీకి వెళ్ళవలసి ఉన్నది

ఈరోజు సాయంకాలం శ్రీశైలం సుంద

(మిగతా 2వ పేజీలో)

పరీక్షల బహిష్కరణలో ఉద్యోగులసహకారానికై అధ్యాపకుల విజ్ఞప్తి

విజయవాడ, జూలై 15 (పి టి ఐ)

పరీక్షలకు సంబంధించిన పనులను బహిష్కరించడం ద్వారా అధ్యాపకులు ఉద్యమాన్ని ఒకటిన పరచవద్దని ఆంధ్ర కళాశాలల అధ్యాపకుల సంఘం గౌరవాధ్యక్షుడు, నాగార్జున వర్సిటీ అధికారులకు ఉపాధ్యాయులకు అధ్యాపకులకు విజ్ఞప్తి చేసింది

జూలై 16వ తేదీనుండి పరీక్షల నిర్వహణకుగాను పభుత్వం గుర్తించిన నిర్ణయాన్ని అధ్యాపకులు సహకార్యవర నేడు చర్చించింది

పరీక్షలకు సంబంధించిన పనులను బహిష్కరించడం ద్వారా ఉద్యమం ఉధృతం కాదని స్థానిక ఉద్యోగ సంఘాలవారిని ఒప్పించే పయత్నాలు చేయాలని సమావేశం నిర్ణయించింది

పభుత్వం తమకోర్కెలను ఆమోదించినట్లయితే పరీక్షలు నిర్వహించడానికి సంఘం తమ సన్నద్ధతను మరోసారి పకటించింది

త్రివేణీ సంగమంలో గురూజీ అస్థికల నిమజ్జనం

అలహాబాదు జూలై 15 (యు ఎన్ ఐ)

ఇటీవల నాగపూర్‌లో పరమపదించిన గురూగోల్వాల్కర్ అస్థికలను నేడు సాయంకాలం త్రివేణీ సంగమంలో నిమజ్జనం చేశారు

రాష్ట్రీయ స్వయం సేవక సంఘం సర్సంఘ్ చాలక్ శ్రీబాలాసాహెబ్ దేవరస్‌తో సహా పలువురు ఆర్ ఎస్ ఎస్ అగ్రనాయకులు నాగపూర్ నుండి రైలులో అస్థికలను తీసుకువచ్చారు

పజలు తమ పియతమ నాయకుని చివరి అవశేషాలను సందర్శించుకోవడానికి అలహాబాదు పాతనగరంలోగల స్వగృహపరిసరాలకు తీసుకువెళ్ళినారు

మధ్యప్రదేశ్ మంత్రివర్గం భవిష్యత్తుపై రేపు నిర్ణయం

కేంద్ర నాయకులతో సేఠీచర్చలు: డి.పి.మిశ్రాతో తిరుగుబాటు వర్గీయుల సంప్రదింపులు

న్యూఢిల్లీ, జూలై 15 పిటిఐ

ఐదుగురు మంత్రుల రాజీనామా, ముఖ్యమంత్రి శ్రీ పి సి సేఠీ మెజారిటి కోల్పోయారని తిరుగుబాటు వర్గం పకటించడంతో మధ్య పదేశ్‌లో ఏర్పడిన రాజకీయ సంక్షోభాన్ని పరిష్కరించడం గురించి కేంద్ర నాయకత్వం ఇంకా నిర్ణయానికి రాలేదు

నేడిక్కడికి వచ్చిన వెంటనే పధానితో దేశీయాంగ మంత్రి శ్రీ దీక్షిత్‌తో శ్రీ సేఠీ చర్చలు జరిపారు రాష్ట్ర రాజకీయ పరిస్థితి గురించి వారికి అయన వివరించారు శ్రీ సేఠీతో మంగళవారంనాడు మరోసారి చర్చించిన తర్వాత అధిష్ఠానవర్గం నిర్ణయం గైకొంటుంది

పధానితో శ్రీ దీక్షిత్ చర్చల అనంతరం పత్రికావిలేకరులతో మాట్లాడుతూ మంగళవారంనాడు కేంద్ర నాయకత్వం అభిపాయం తెలిసిన తర్వాత ఐదుగురు మంత్రుల రాజీనామాలను ఆమోదించిందీ గురించి తాను నిర్ణయానికి రాగలనని శ్రీ సేఠీ అన్నారు

కాంగ్రెస్ శాసనసభ్యులందరూ అధిష్ఠానవర్గం అభిమతాన్ని పాటించగలరనే దృఢవిశ్వాసాన్ని అయిన పకటించారు శాసనసభ సమావేశంలో వివాదం తలతీయదని అయన అన్నారు

మధ్యపదేశ్ సమస్యను ఏవిధంగా పరిష్కరించ దలుచుకొన్నారనే వివరాన్ని పధాని ఇందిరాగాంధీ కాని, శ్రీ దీక్షిత్ కాని వ్యక్తం చేయలేదని అయన అన్నారు

బీహార్, గుజరాత్ పరిణామాలవల్ల తమ రాష్ట్రంలోని తిరుగుబాటు వరానికి పోత్సాహం లభించిందనీ మాజీముఖ్యమంత్రి శ్రీ డి పి మిశ్రాపాలిని నడిపిస్తున్నారనీ రాజీనామాచేసిన మంత్రులంతా ఆయనవర్గం వారేనని శ్రీ సేఠీ అన్నారు

బీహార్ ముఖ్యమంత్రి శ్రీ పాండే మాదిరిగా తాను వ్యవహరించదలుచుకోలేదనీ, అధిష్ఠానవర్గ అనుమతి పొందనిదే తాను పార్టీ శాసనసభా పార్టీ విశ్వాసాన్ని కోరజాలననీ అవిశ్వాస తీర్మానం తీసుకురాలన్నా, తిరుగుబాటు వర్గంవారుకూడా అవిధంగానే అనుమతి పొందాలనీ శ్రీ సేఠీ వివరించారు

డి.పి.మిశ్రాతో తిరుగుబాటు వర్గీయుల సంప్రదింపులు

భోపాల్ - అధిష్ఠానవర్గంతో చర్చలకై ముఖ్యమంత్రి శ్రీ సేఠీ ఢిల్లీకివెళ్ళగా నిన్న రాజీనామాచేసిన మంత్రులలో కొందరితో సహా తిరుగుబాటువర్గ నాయకులు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ డి పి మిశ్రాతో సంప్రదింపులకై జబల్‌పూర్‌కు వెళ్ళారు

శ్రీ సేఠీకి వ్యతిరేకంగా తిరుగుబాటు వర్గీయులు శాసన సభ్యుల సంతకాలు సేకరిస్తున్నారు

ప్రెసిడెంట్ నిక్సన్ ఆరోగ్య పరిస్థితి స్వల్పంగా మెరుగు

వాషింగ్టన్ జూలై 15 (ఎ పి)

నిమోనియా వ్యాధికిచికిత్సా నౌరా వైద్యశాలలో చికిత్స తీసుకుంటున్న పెసిడెంట్ నిక్సన్ ఆరోగ్యం కొంత మెరుగుపడినది ఆయన రాత్రి సుఖంగా నిద్రపోయారు ఎదురొమ్ముపై గల ఒత్తిడి నొప్పి తగ్గినది.

18న నిరసన దినం జరుపాలని తెలంగాణా ప్రజాసమితి పిలుపు

హైదరాబాద్ జూలై 15 (ఎ ఎన్ ఎస్)

ఉభయ పాంతాల పజలు కోరిన విధంగా రాష్ట్రాన్ని విభజించి ఆంధ్ర తెలంగాణా రాష్ట్రాలను ఏర్పాటుచేయడంలో భారత పభుత్వం విఫలమైనందున ఈనెల 18న నిరసన తెలుపడానికి తెలంగాణా ప్రజాసమితి నిర్ణయించినది

రాష్ట్ర విభజనే ఆంధ్ర పదేశ్ పస్తుతం ఎదుర్కొంటున్న సమస్యకు సరియైన పరిష్కారమని తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షులు బి సత్యనారాయణరెడ్డి ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు

నల్లబ్యాడ్జీలు ధరించడం నలజెండాలను ఎగుర వేయడం నిరసన ఊరేగింపులను తీయడంద్వారా ఈనెల 18న నిరసన దినాన్ని జరుపాలని శ్రీ సత్యనారాయణరెడ్డి తెలంగాణా పాంతం పజలను కోరారు

వియత్నామ్ విప్లవ ప్రభుత్వ నిర్బంధంనుండి ఇద్దరు కెనడియన్ల విడుదల

సైగాన్, జూలై 15 (ఎ పి)

దక్షిణవియత్నామ్ విప్లవ పభుత్వం గత 17 రోజులనుండినిర్బంధంలో ఉంచిన ఇద్దరు కెనడా అధికారులనూ అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్‌కు చెందిన ఇద్దరు వియత్నామీస్ ఉద్యోగులనూ నేడు విడుదల చేసారు.

అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్‌కు చెందిన ఇతర సిబ్బంది, విడుదలైన నలుగురు ఉద్యోగులను బుధవారం ప్రాంతం నుండి సైగాన్‌కు తీసుకువచ్చారు.

వినియోగ వస్తువుల ధర రెండింతలు పెరుగుదల

హైదరాబాద్, జూలై 15 యు ఎన్. ఐ)

గత ఆరు మాసాలలో మన రాష్ట్రంలో నిత్యావసరవస్తువులలోకొన్ని దరలు నూటికి నూరు శాతం పెరిగినట్టు యు ఎన్ ఐ వార్తా సంస్థ జరిపిన సర్వేలో వెల్లడైనది

గత ఆరు నెలలో నగరంలో బియ్యం పప్పు దినుసులు చింతపండు, వంట నూనెలతో సహా పెక్కు నిత్యావసర వస్తువుల ధరలు ముఖ్యంగా చిల్లర ధరలు వేగంగా పెరుగుతున్నట్టు రాష్ట్ర పభుత్వ అర్థగణాంక శాఖ పత్రికలు [illegible] తమ పత్రికలలో కూడా సూచించారు.

ఈ ధరల పెరుగుదలకు ఉత్పత్తి లోటులు పెరిగిపోవడం కారణమని ఇటు చిల్లర వర్తకులు అటు టోకు వర్తకులు ఉభయ వర్గాలవారు చెబుతున్నారు దేశంలోని ద్రవ్యోల్బణమే దీనికి చాలావరకు కారణమని వీరిలో విద్యావంతులైనవారు వివరించారు.

వర్తకుల గోడు

ధరలు పెరుగుదలను [illegible] కూడా కట్టలుగట్టుతున్నదని, ఎంత అవసరమైతే తప్పదేమనీ ఎవరూ కొనడం చేయడం లేదనీ వ్యాపారం తగ్గిపోయిందని తెలియకుండానే వారు పొదుపు చేస్తున్నారనీ ఈ వర్తకులు వాపోతున్నారు

ధరల పెరుగుదల కేవలం వసువుల వరకే పరిమితంగా లేదు ఇందులోపని మనిషి, వంటవాడు డాక్టరు, చివరకు పాకీవారు కూడా దీనివల్ల వేతనం పెంచాలని కోరుతున్నారు

ఈ ధరల పెరుగుదలకు బాధ్యతలుతా

(మిగతా 2వ పేజీలో)

ప్రజలకు చాలినంత ధాన్యాల సరఫరాకై జనసంఘం ఉద్యమం

హుగ్లీ జూలై 15 పిటిఐ)

సరసమైన ధరలలో వినియోగదారులకు నిత్యజీవితావసరవస్తువులను ఆహారధాన్యాలను చాలినంతగా సరఫరా చేయాలని కోరుతూ వచ్చేనెల జనసంఘం పెద్దపెట్టున ఉద్యమాన్ని పారంభించనుందని పార్టీ అధ్యక్షుడైన శ్రీ నానాజీదేశ్‌ముఖ్ వేడిక్కడ తెలిపారు

పట్టణ పాంతాలు, గ్రామీణ పాంతాలలోని వినియోగదారులు ఊరేగింపుతీయడం శాంతియుతంగా పదర్శనలు జరుపడం ఈ ఉద్యోగనలో భాగంగా ఉంటుందని పభుత్వ గోదాములవద్దకు పదర్శకులు వెళ్ళి చౌకధర దుకాణాలకు చాలినంతగా ఆహారధాన్యాలను ఇవ్వాలని కోరుతారని శ్రీ దేశ్‌ముఖ్ ఇక్కడ పతిభావిలేకరులకు తెలిపారు

రానున్న రెండు 3 నెలలలో దేశంలో ఆహారధాన్యాలు సరఫరా పరిస్థితి ఇంకా క్లిష్టం కాగలదని జనసంఘ నాయకుడు అన్నారు గత సంవత్సరపు కాటక పరిస్థితులవల్ల ఆహార ధాన్యాల ఉత్పత్తిలో ఏర్పడిన కొరత వినియోగదారులకు ఆహారధాన్యాలు చాలినంతగా సరఫరా కాకపోవడానికి పూర్తిగా కారణం కాబోదని, ఆహారధాన్యాలను దాచివేయడాన్ని నిరోధించే ఉత్తర్వులను పభుత్వంసమంగా అమలు జరపడం లేదని విత్తవాణి చాలినంతగా దొరకకపోవడంవల్ల ఈ సంవత్సరం మహారాష్ట్రంలో 25 నుండి 30 శాతం భూములలో రబీపంటల్ని జేవట్టలేదని శ్రీ దేశ్‌ముఖ్ వివరించారు.

నర్మదానదికి వరదలు

బరోడా జూలై 15 పిటిఐ)

నర్మదానది వరద ఉధృతంకావడంతో జోక్‌నగరం పరిసర గ్రామాలలోని పజలు పాలు పశువులకు జిల్లాఅధికారులు నేడు హెచ్చరిక చేశారు. నది నీటిమట్టం నేటిరాత్రి పమాదస్థాయినిమించవచ్చునని అధికారులు తలుపుతున్నారు

బినాకా ఫ్లోరైడ్* టూత్‌పేస్ట్ పళ్ళ నొప్పుల్ని నివారించి పిప్పిపళ్ళు కాకుండా చేస్తుంది.

"అందుకే మీరు బినాకా ఫ్లోరైడ్‌నే వాడాలి

దంత వైద్యులూ, పరిశోధన చేసే వైజ్ఞానికులూ అంగీకరించారు

*"పిప్పిపళ్ళ నుంచి కాపాడటానికి ఫ్లోరైడ్ అనే ముఖ్య పదార్థం ఉందని యిప్పుడు మనకు తెలుసు. దంత చికిత్సా రంగంలో పరిశోధన. విజ్ఞానం సాధించిన ఘన విజయాల్లో యిది ఒకటి" ది జర్నల్ ఆఫ్ మెడికల్ న్యూస్ (ది మెడిసిన్ & సర్జన్ VIII 252-57 ఫిబ్రవరి, 1967)".

బినాకా ఫ్లోరైడ్‌తో పళ్ళు తోమండి- మీ పళ్ళు బాగా గట్టిపడతాయి.

బినాకా టూత్‌బ్రష్‌కి గుండ్రటి కొసలు ఉంటాయి ఇనుప్పను మీమాత్రం గాయపరచవు.

CIBA

ULKA-CF-33 TB

పోలీసులు అరెస్టు చేసిన మహిళ విడుదలకు విజ్ఞప్తి

హైదరాబాద్, జూలై 15

వరంగల్ జిల్లా జనగామ తాలూకా కారాయణపురం గ్రామానికి చెందిన శ్రీ బిలయ్య సతీమణి శ్రీమతి చిలుకమ్మను గత జూన్ 1న విసునూరు పోలీసులు అరెస్టు చేసి అనేక విధాలుగా హింసించారని ఆమెను విడుదల చేసినట్టు ఈనాటికి సమాచారం లేదని అత్యాచారాలకు స్వస్తి చెప్పి ఆమెను వెంటనే విడుదల చేయాలని కోరుతూ నగర పౌరహక్కుల సంఘం కన్వీనరు శ్రీ పి వెంకటేశ్వర్లు ఒకప్రకటనద్వారా కోరారు

రాష్ట్ర క్రీడామండలికి 25 లక్షల గ్రాంటుకై ఎం.ఆర్. కృష్ణ విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లీ, జూలై 15

ఐదవ ప్రణాళికాకాలంలో జిల్లాకు లక్ష రూపాయల వంతున పాలీనా 25 లక్షల రూపాయల గ్రాంటు మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ క్రీడామండలి అధ్యక్షుడు శ్రీ ఎం ఆర్ కృష్ణ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్టు తెలుస్తున్నది

వరమాన సంవత్సరానికి పది లక్షల రూపాయల గ్రాంటుకుకూడా ఆయన విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రపతిపాలనవల్ల తాత్కావరణం మెరుగుపెందిన దృష్ట్యా విద్యార్థులు, యువకుల దృష్టిని రాజకీయాలనుండి క్రీడారంగం వైపు మళ్ళించడానికి ఇది అనుకూలమైన తరుణమని శ్రీ కృష్ణ కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ వి.బి రమణ్‌కు వ్రాసిన లేఖలో చెప్పారు.

తెందరు ప్రకటన

రెండు సంవత్సరాలకాలం గజ్వేల్ II మార్గంలో పాలను రవాణా చేయుటకు తెందరు.

రెండు సంవత్సరాల కాలం పాలకేన్‌లు, బిస్ కేన్‌లు, బిస్ బ్లాక్‌లు మరియు ఇతర ప్రభుత్వ వసువులు వగైరాలను రవాణా చేయుటకు గజ్వేల్ పాలశీతలీకేంద్రమువద్ద నౌక వాహనము నుంచి మరియు అవతలనుండి గజ్వేలు ii మార్గంలో ముడి పాలను సేకరించి వానిని తిరిగి గజ్వేలు పాలశీతలీ కేంద్రమునకు రవాణాచేయుటకు రన్నింగ్ కి లో మీటరుకు రేటు పేర్కొంటూ సీలువేయబడిన టెండర్లు కోరబడుతున్నవి

"రెండు సంవత్సరాలు కాలం గజ్వేల్ II మార్గంలో పాలను రవాణా చేయుటకు టెండర్" అని పైన పేర్కొంటూ టెండరు జనరల్ మేనేజరు సెంట్రల్ డెరీ, హైదరాబాదు-40 వారికి 27-7-73 మధ్యాహ్నం 2.00 గంటలోగా చేరునటు పంపాలి టెండర్లు అదేరోజున మధ్యాహ్నం 3-00 గంటలకు తెరువబడును షరతులు మరియు నిబంధనలు సేకరణ కేంద్రాలనుసూచించు పటములతో టెండరుఫారాలను అసిస్టెంట్ మిల్క్ కమీషనరు కార్యాలయము, డెరీ డెవలప్‌మెంట్ శాఖ, హైదరాబాదు-40 నుండి టెండరు డాక్యుమెంట్ల ఖరీదు రు 5-15-/ లు (ఐదు రూపాయిల పది పైసలు మాత్రమే) ను స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదులోగాని లేదా ఏ ప్రభుత్వ ట్రెజరీలోగాని దిగువ ఎకౌంట్ హెడ్‌కు చెల్లించి సదరు చలానును పత్రం దాఖలు చేసి నుండి 26-7-73 వ తేదీ సాయంత్రం 5-00 గంటల వరకు పని చేయు రోజులలో చూపించి పొందవచ్చును

"124 కేపిటల్ బాట్‌లే ఆన్ స్కిమ్స్ ఆఫ్ గవర్నమెంటు చేడిగ్ (డి అండర్ మిసిలేనియస్ స్కిమ్స్-కె-డైరీ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ IX సెంట్రల్ డైరీ, పౌష్యూర్‌మెంట్ డిస్ట్రిబ్యూషన్ అండ్ ట్రాన్స్‌పోర్ట్ (8) డిడక్షు రెసిడ్స్ అండ్ రికవరీస్ ఆన్ కాపిటల్ ఎకౌంట్ బి అండర్ రిసీట్స్ (సీల్ ఆఫ్ టెండరుఫారమ్స్ ఫర్ గజ్వేల్ II రూట్)

టెండరు ధరావతుపెకంరు. 1000/- (వెయ్యి రూపాయిలు మాత్రమే) స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదులోగాని లేదా ప్రభుత్వ ట్రెజరీలోగాని జనరల్ మేనేజరు డైరీ డెవలప్‌మెంట్‌శాఖ, హైదరాబాదు-40 వారి పేరిట దిగువ హెడ్ ఆఫ్ ఎకౌంటుకు చెల్లించి మరియు సదరుచలానును టెండరు డాక్యుమెంట్ల వెంట (విడి కవరులో) పంపాలి

"టి-డిపాజిట్స్ అడ్వాన్సెస్ - అడ్వాన్సెస్ టాట్ బేరింగ్ ఇంట్రస్టు - అదర్ డిపాజిట్స్-సివిల్ డిపాజిట్స్ - రెవెన్యూ డిపాజిట్స్ - ఇండియా డిపాజిట్ వర్క్స్ ఆఫ్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫ్ మిల్క్ ఇన్ కేవర్ ఆఫ్ జనరల్ మేనేజరు, డెరీ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ హైదరాబాదు-40"

1. 1970 మొదలుకన్నా పాత బాహనములను తప్పించిన టెండరు దరఖాస్తు లేయ నవసరంలేదు
2. ఏ కారణం చూపకుండా ఏ టెండరునైనా తిరస్కరించుటకు జనరల్ మేనేజరు, డెరీ డెవలప్‌మెంట్‌శాఖ, హైదరాబాదు-40 వారికి హక్కు గలదు

సం/- అరిఫ్ మొహిద్దీన్

ఐ/సి జనరల్ మేనేజరు

DIPR & T—438/73

నిరుద్యోగ వ్యవసాయ పట్టభద్రులకోసం నాలుగు స్వయం ఉపాధిపథకాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ జూలై 15

నిరుద్యోగులుగాఉన్న 842 మంది వ్యవసాయ పట్టభద్రులకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరుచేసిన నాలుగు స్వయం ఉపాధి పథకాలలో ఈ ఏడాది ఉపాధి లభిస్తుంది

1972 డిసెంబర్ 31 నాటికి రాష్ట్రంలో 809 మంది వ్యవసాయ పట్టభద్రులు, 82 మంది వ్యవసాయ ఉన్నత పట్టభద్రులు నిరుద్యోగులుగా ఉన్నారు.

ఈ పథకాలకు 12లక్షల 58వేలు అర్హత

మొత్తం ఏడాది శిక్షణ కాలంలో వీరికి ఒక్కొక్కరికి నెలకు 800రూపాయల ఉపకార వేతనం ఇస్తారు.

మొదటి పథకం క్రింద 100 మంది వ్యవసాయ పట్టభద్రులకు విత్తనాల ఉత్పత్తి లో శిక్షణ ఇస్తారని అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు

శిక్షణ పూర్తయినాక వీరు మేలిరకం విత్తనాల ఉత్పత్తి కార్యక్రమాన్ని స్వయంగా చేపడతారు వీరికి అవసరమైన సాయాన్ని రాష్ట్ర వ్యవసాయశాఖ అందజేస్తుంది

రెండవ పథకం క్రింద 100 మంది వ్యవసాయ పట్టభద్రులకు భూసారం రసాయనిక ఎరువుల పరీక్ష, పంటల పద్ధతులు, సస్యరక్షణ, స్థానిక అవసరాలకు తగిన పద్ధతుల రూపొందించడం మున్నగు విషయాలలో శిక్షణ ఇస్తారు

మూడవ పథకం క్రింద సమగ్ర వ్యవసాయ ప్రాంతాల విస్తరణకోసం 100మంది వ్యవసాయ పట్టభద్రులను ఎంపిక చేస్తారు.

క్రిమిసంహారక ఔషధాల చల్లడం అమలు కోసం మరో 48మంది వ్యవసాయ పట్టభద్రులను ఎంపిక చేస్తారు. వీరికి మొదటి సంవత్సరం శిక్షణ ఇచ్చి ఆ తరువాత వ్యవసాయాశాలలో ఉపాధి కల్పిస్తారు.

మైనారిటీలు, బలహీన వర్గాల ప్రతినిధివర్గం నేడు ఢిల్లీకి ప్రయాణం

హైదరాబాద్, జూలై 15 (యు ఎన్ ఐ)

బలహీన వర్గాలు అల్ప సంఖ్యాకులు పద్దెనిమిది మంది నాయకుల తల ప్రతినిధి వర్గం రేపు ఢిల్లీకి బయలుదేరుతున్నది ఈ ప్రతినిధి వర్గానికి మైనారిటీలు, బలహీన వర్గాల అఖిల భారత సమాఖ్య అధ్యక్షులు సయ్యద్ అస్గర్ హుసేన్ నాయకత్వం వహింపుతారు

ఈ ప్రతినిధి వర్గం ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని కలుసుకొని దేశాన్ని ముక్కలుగా ఆంధ్రప్రదేశ్‌ను ఎదుర్కొంటున్న సమస్యలపై ఒక విజ్ఞాపన పత్రాన్ని అందజేస్తుంది.

ఆంధ్ర ప్రదేశ్‌లో ఏర్పడిన రాజకీయ ప్రతిష్టంభన పరిష్కారానికై ఈ ప్రతినిధి వర్గం ప్రధానికి ఒక పరిష్కారాన్ని సూచించగలదు

గుంటూరు, కర్నూలు, వరంగల్‌లలో ఇటీవల జరిగిన అల్పసంఖ్యాకులు బలహీన వర్గాల మండల సభలలోఆమోదించిన తీర్మానాలను తక్షణమే అమలుపరచవలసిన అవసరతకలదని ఈ ప్రతినిధివర్గం ప్రధానిని ఇతర కేంద్ర నాయకులను, కాంగ్రెస్ అగ్ర నాయకత్వాన్ని కోరగలదు.

ఢిల్లీకివెళ్లే ప్రతినిధి వర్గం సభ్యులు:

సయ్యద్ అస్గర్ హుసేన్ అధ్యక్షులు ఎన్ నాగప్ప ఉపాధ్యక్షులు పి శౌరయ్య ఎమ్, నానాదాస్, సయ్యద్ ఇబ్రాహిమ్, గోకా రామస్వామి, బి రామమోహనరావు, కార్యదర్శులు డాక్టర్ శ్రీమతి ఎస్. శర్మకోశాధికారి, లింగాల బాలిరెడ్డి, కె వెంకటస్వామి, కపూరి పట్టాభిరామయ్య ఆర్ హలాక్, అహ్మద్ హుసేన్ దాలిపరి శేషయ్య, నాథం నరసింహారావు, సిద్దయ్య నాయుడు నబిసాహెబ్, తులాబందుల నాగేశ్వరరావు

ఉపాధ్యాయులతో క్లర్కు పనిచేయించే పద్ధతి విరమణకై విజ్ఞప్తి

హైదరాబాద్, జూలై 15

పాఠశాలలలో విద్యాబోధనకై నియమించిన ఉపాధ్యాయులను ప్రభుత్వ కార్యాలయాలకు పంపుకొనివచ్చి, అక్కడ గుమాస్తాల పనిచేయించడం విరమించుకోవాలని ఆంధ్రవిలీకరిక్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర విద్యాశాఖకు విజ్ఞప్తి చేసింది. ఈ విధంగా కార్యాలయాలకు డెప్యూట్ అయిన ఉపాధ్యాయులసంఖ్య పెరిగిపోతున్నందుకు ఈసంఘ కార్యవర్గం ఆందోళన వ్యక్తం చేసింది

ఈ ఉపాధ్యాయులను విద్యాబోధనకోసం నియమించారే కాని గుమాస్తా పనికికాదని, అంతగా అవసరమయితే అదనంగా ఉన్న ఉపాధ్యాయులనందరినీ గుమాస్తాలుగా నియమించి ఆ తరువాత క్రమక్రమ పనిచేయించుకోవడం సమంజసం. గా ఉంటుందని విద్యాశాఖ డెరెక్టర్ కార్యాలయం, జిల్లా విద్యాధికారి శాఖ కార్యాలయం డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ కార్యాలయాలలో క్రమక్రమ పని చేసున్న ఉపాధ్యాయులను గురించి ఆమోదించిన తీర్మానంలో సంఘ కార్యవర్గం సూచించింది.

ప్రణాళిక, ప్రణాళికేతర పథకాలక్రింద టీచర్ ఉద్యోగాల కొనసాగింపు ప్రభుత్వానికి అభ్యర్థన

హైదరాబాద్, జూలై 15 (యు ఎన్ ఐ)

ప్రణాళిక, ప్రణాళికేతర పథకాలక్రింద ఏర్పరచిన వివిధ ఉపాధ్యాయ పదవులను కొనసాగించడానికి తక్షణమే ఉత్తర్వులు జారీచేయాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు ఎ. శ్యామసుందరరావు ప్రభుత్వాన్ని కోరారు

ప్రభుత్వ విద్యాసంస్థలలో పనిచేస్తున్న వలువురు ఉపాధ్యాయులకు సకాలంలో వేతనాలు లభించక ప్రతిసంవత్సరం బాధపడుతూ ఉండటాన్ని చూసూ ఉన్నామని ఈ పదవులను కొనసాగించడానికి సంబంధించిన ఉత్తర్వులు జారీ చేయడంలో జరిగే జాప్యమే ఉపాధ్యాయులు వేతనాలు దొరక్క ఇబ్బందులకు గురి అవడానికి కారణమని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ ఆర్థిక సంవత్సరం ప్రారంభమైన తర్వాత నాలుగు నెలలకోసం మాత్రమే పదవుల ఉపాధ్యాయ పదవులను మంజూరు చేసినదని శ్రీ శ్యామసుందరరావు తెలిపారు

నాలుగవ తరగతి సిబ్బందికి బ్యాంకు రుణాలకై విజ్ఞప్తి

హైదరాబాదు, జూన్ 15

ప్రభుత్వ సిబ్బందిలో నాలుగవ తరగతి సిబ్బంది ఆర్థికంగా బలుగు వర్గానికి చెందిన వారనీ వారు విపరీతంగా పెరిగిపోతున్న నేటి పరిస్థితులలో జీవనంగడుపుకోవడమే వారికి కష్టంగా ఉన్నదనీ అత్యవసరమైన ఖర్చుల కోసం అప్పులుచేసి అధిక వడ్డీలు చెల్లించలేక రుణభారంలో కుంగిపోతున్న వర్గం వారికి జాతీయం చేసిన బ్యాంకులు తక్కువ వడ్డీపై రుణాలు ఇచ్చి ఆదుకోవడం ఎంతో అవసరమని తంగిరాల నాలుగవ తరగతి సిబ్బంది సంఘం అధ్యక్షుడు శ్రీ బి ఓదయ్య ఒక ప్రకటనలోఅన్నారు.

పరీక్షల నిర్వహణలో అధ్యాపకుల సహకారానికై విజ్ఞప్తి

ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుని ప్రకటన

(ఆంధ్రభూమి విలేకరి)

విశాఖపట్నం జూలై 15

ఈ నెల 28 వ తేదీనుండి ప్రారంభం కావలసిన యూనివర్సిటి పరీక్షలలో సహకరించవలసిందిగా ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ శ్రీ ఎల్ బుల్లయ్య అధ్యాపకులందరికీ విజ్ఞప్తి చేసారు

ప్రైవేట్ కళాశాలలలోని అధ్యాపకులు గత జూన్ నెల 20 వ తేదీనుండి సమ్మె చేసున్నారు

శ్రీ బుల్లయ్య తమ ప్రకటనలో సమ్మె చేసున్న అధ్యాపకుల సమస్యలు న్యాయమైనవనీ వారిస్థితిగతులను మెరుగుపరచడానికి ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషి చేయగలదని ఆశిస్తున్నామనీ యు ఎన్ ఐ వార.

నేరడలో హరిజన సమాజం స్థాపన

నేరడ, జూలై 15

నల్లగొండ జిల్లా నేరడ గ్రామంలో ఇటీవల హరిజన సమాజాన్ని స్థాపించారు

ఈ సమావేశానికి గ్రామ యువజన సంఘ అధ్యక్షుడు శ్రీ సి హెచ్. సీతారాములు అధ్యక్షత వహించారు పల్లకులమత వేధాలను విడిచి వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని ఆయన అన్నారు శ్రీయుతులు సి హెచ్. కృష్ణలారి, పి అయోధ్య, పి సత్యనారాయణ ప్రసంగించారు

కార్యవర్గానికి ఈ క్రిందివారిని ఎన్నుకున్నారు

అధ్యక్షుడు శ్రీ నల్ల గోపాల్, కార్యదర్శి శ్రీ నల్ల ఎల్లయ్య కోశాధికారి శ్రీ గుండె గోపాల్, సభ్యులు శ్రీయుతులు నల్ల ముత్యాలు నల్లదాన మల్లయ్య, దూదెల లింగయ్య, బంగు పెద్దయ్య,

బంగ్లాదేశ్‌కు మద్దతుపై మలేసియా ప్రధాని హామీ

కౌలాలంపూర్, జూలై 15 (పి టి ఐ.ఎ పి)

అన్ని అంతర్జాతీయ సమావేశాలలో బంగ్లాదేశ్‌ను తమ దేశం బలపరుస్తుందని మలేసియా ప్రధాని తున్ అబ్దుల్ రజాక్ హామీ ఇచ్చారు

బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి డాక్టర్ కమాల్ హుసేన్ తనను కలుసుకొనిచర్చలు జరిపిన సందర్భంలో తున్ అబ్దుల్ రజాక్ పైవిధంగా హామీ ఇచ్చారని నిన్న ఇక్కడ వెలువడిన సంయుక్త ప్రకటన తెలుపుతున్నది.

భారత ఉపఖండం ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలు. సర్వసాధారణ పరిణామాలు మరియు నిలుదనలను డిప్యూటి డైరెక్టర్ అప్ అగ్రికల్చర్‌వారి కార్యాలయము నిజామాబాద్ నుండి పనిచేయు రోజులు నెలా ఉదయము 10-30 నుండి సాయంత్రము 5 గంటలవరకు పొందవచ్చును. టెండరు ఫారములు స్వయంగా గాని లేదాపోస్టుద్వారాగాని పొందవచ్చును. టెండరు సిద్ధపత్రములో డిప్యూటి డైరెక్టర్ అప్ అగ్రికల్చర్, నిజామాబాదు వారికి 20-7-73 నాడు సాయంత్రము 4 గంటలలోగా చేరవలసిన మరియు పత్రములపై పెద్ద అక్షరాలలో "టెండర్ ఫర్ ట్రాన్స్‌పోర్టు కంటాక్టర్" అని పేర్కొనాలి. టెండర్లు మరునటి రోజున ఉదయం 11 గంటలకు హాజరయ్యే టెండర్దారు లేదా వారి పతినిధుల సమక్షములో తెరువబడును.

టెండర్లన్నిటినీనిరాకరించుటకుడిప్యూటీ డైరెక్టర్ అప్ అగ్రికల్చర్ నిజామాబాద్ వారికి హక్కుగలదు. గుర్తింపుకలిగిన కంట్రాక్టర్లు ఎరువులు, విత్తనములు మరియు పెస్టిసైడ్స్‌లను కనీసం ఒక సంవత్సరకాలము రవాణా కాంట్రాక్టుకు బదులుగానట్లు నిర్ణీత పద్ధతిలో స్టాంపు సేవరుపై ఎగ్రిమెంటును సమర్పించవలయును.

డిప్యూటీ డైరెక్టర్ అప్ అగ్రికల్చర్
నిజామాబాద్.

DIPR & T—454/73

పిన్సిపాల్ కార్యాలయము
ఇనిస్టిట్యూట్ అఫ్ మెడికల్ సైన్సెస్
ఉస్మానియా మెడికల్ కాలేజి
హైదరాబాదు, ఆంధ్ర
తేది 9-7-1973

ప్రకటన

1973-74 సంవత్సరానికి ఈ కాలేజీలో కానిటరి ఇనస్పెక్టర్ కొరకు 25 సీట్లలో అడ్మిషన్‌కై తెలంగాణా ప్రాంతపు అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుతున్నవి. పై తెలిపిన కోర్సుకు దరఖాస్తు ఫారములు, ప్రాస్పెక్టస్ మరియు సిలబస్‌లను హైదరాబాదు ఉస్మానియా మెడికల్ కాలేజి సోషల్ అండ్ ప్రివెంటివ్ మెడిసిన్ ప్రొఫెసర్ కార్యాలయము నుండి రు 1/- (ఒక రూపాయి మాత్రమే) కౌంటర్‌లో లాభంగానివి లేదా మనియార్డర్ ద్వారా గాని 13-7-1973 నుండి 20-7-1973వ తేదీ వరకు ఉదయం 10-30 నుండి 1-00 గంటలవరకు పని దినములలో స్వీకరించబడును.

కానిటరి ఇనస్పెక్టర్ కోర్సులో అడ్మిషన్ తీసికోవాలనుకొనే దరఖాస్తుదారు సెలవును కమిటీ సమక్షములో యిచ్చుటకు తమ స్వంత ఖర్చులపై హాజరుకావలయును ఇంటర్వ్యూకు తగిన అభ్యర్థులను పిలుచుటకు సెలెక్షన్ కమిటికి హక్కు కలదు

అర్హతనిబంధనలు ఎన్నుకొనబడిన అభ్యర్థులకు దరఖాస్తులలో తెల్పిన వస్తువు చిరునామాకు తెలియజేయబడును వారు తప్పనిసరిగా 18-8-1973 తేదీనగాని లేదా అంతకు ముందుగానే ఈ కాలేజీలో హాజరు కావలెను పై తెల్పిన తేదీన తరగతులకు హాజరుకానివారికి అడ్మిషన్ లభించదు. మరియు వారిలో కన్వెంటింగ్ జాబితాలోగల అభ్యర్థులను తీసికొనబడును

సం/ ప్రిన్సిపాల్

(DIPR & T—439/73)

ఆకాశవాణి

మంగళవారం
17-7-1973

హైదరాబాద్-ఎ

ప్రసారము 1

ఉ 6-00 వందేమాతరం 6-04 మంగళధ్వని 6-10 భక్తిరంజని 6-40 సూక్తి ముక్తావళి 6-45 వాద్యగోష్ఠి 6-55 పాడి-పంట 7-04 కార్యక్రమ వివరణ 7-15 టి వి సుబ్రహ్మణ్యశాస్త్రి 7-40 ప్రాంతీయ వార్తలు 7-45 సంకీర్తనం 8-20 ఎ ఆయ లక్ష్మి వయొలిన్ 8-00 ప్రసారసమాప్తి

ప్రసారము 2

మ 11-40 ఉన్నత పాఠశాలలకు 12-05 వాద్య సంగీతం 12-30 హిందీ పాఠం 12-40 కార్మికుల కార్యక్రమము 1-10 టి తిమీస్ 1-30 పనితావాడ (విజయవాడ నుండి రిలే) 1-59 వార్తా పరిజ్ఞానము 2-10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు 8వ తరగతికి ఆంగ్లములో పాఠాలు 2-30 ప్రసార సమాప్తి

ప్రసారము 3

సా 5-30 టి వి సు బ్రహ్మణ్యశాస్త్రి 5-55 సుర సంస్కారం 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ఉర్దూలో వార్తలు 6-26 ప్రసార విశేషాలు 6-30 గ్రామసీమలు 6-55 పేద్ద సమాచారం 7-00 అనగ అనగ కథానిక 7-15 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7-40 రైతులకు సూచనలు 7-45 టి తిమీస్ 8-00 నాటిక 8-30 రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధి ప్రసంగం 8-45 లలిత సంగీతం 9-15 గీతభారతి 9-30 జాతీయ కార్యక్రమముపై ప్రసంగం (ఢిల్లీనుండిరిలే) 9-45 మళ్ళీ వింధాం 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

ప్రసారము 1

ఉ 6-30 వందేమాతరం, 6-40 ఈశ్వరఅల్లా తేరేనామ్ యువవాణి 7-02 కార్యక్రమావళి 7-05 లలిత సంగీతం 7-20 ముఖాముఖి 7-30 పిల్లిగానే 7-50 విద్యార్థిలోకం 8-10 హిందూస్థానీ సంగీతం 8-26 చిత్రసీమ 9-00 పి జె కారేకర్ 9-30 ప్రసార సమాప్తి

పసారము 2

మ 1-45 కల్యాణి రాయ్ సితార్ 2-00 పిల్లిగానే 2-20 పిల్లిగానే 2-30 శ్రీలంక ప్రాంతీ 3-02 ప్రసార సమాప్తి

పసారము 3

సాయువవాణి 5-30 కర్ణాటకసంగీతం 5-45 టి తిమీస్ 6-10 రంగులతెర 6-40 పిల్లిగానే 7-02 కార్యక్రమావళి 7-05 కర్ణాటకసంగీతం 7-20 వ్యాసకార్యక్రమము 7-50 కిరాలోకం 8-02 కార్యక్రమ విశేషాలు 8-05 ప్రసంగం (హిందీ) 8-15 రేడియో వారా ప్రసారం 8-26 రఘునాథ్ సేన్, వేణువు 9-00 కిరంగ్ 9-30 అబ్దుల్ హమీద్ అబ్దల్ హుస్సేన్ 9-45 నైరంగ్ (ఉర్దూలో కార్యక్రమం) 10-30 ప్రసార సమాప్తి.

రాష్ట్ర విభజనకు సంయుక్త సోషలిస్టు పార్టీ అభ్యర్థన

హైదరాబాద్ జూలై 15 (యు.ఎన్ ఐ)

వరంగలుతో కూడుకున్న సమైక్యత కాని వరంగలులేని సమైక్యతకానికూడదని ఆంధ్ర ప్రదేశ్‌ను విభజించి రెండు రాష్ట్రాలను ఏర్పాటుచేయాలని సంయుక్త సోషలిస్టుపార్టి నగర సభ కోరింది

ఈ సభ ఈనెల 18న నిరసన దినంగా జరుపాలని రెండు రాష్ట్రాలను ఏర్పరచకపోవడంపై నిరసన ఆందోళనకు కోరింది

జిల్లా సమైక్యత పేర తెలంగాణా ప్రజలను ఇక్కడి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, ఫెడరల్ కమిషన్ చైర్మన్ జస్టిస్ వి దత్తన్ మోసం చేయ చూస్తున్నారని ఈసభ పేర్కొన్నది ప్రత్యేక రూపాయికి ప్రాధాన్యత కొప్పున ప్రత్యేకం చేయకపోతే ఆందోళన పోరాటం జరుగుతుందని ఈసభ హెచ్చరించింది అధిక ధరలకు నిరసనగా 17న జరుగనున్న లాండ్‌డౌన్ విద్యార్థులు యువజనులు పిలుపు ఇవ్వడాన్ని ఈసభ బలపరచింది

సుజాతనగర్ గ్రామ పంచాయతీకి జలగం వర్గీయుల గెలుపు

కొత్తగూడెం జూలై 15 పి.టి ఐ.

ఎల్లందు తాలూకాలోని సుజాతనగర్ గ్రామ పంచాయతీకి జరిగిన ఎన్నికలలో శ్రీ జలగం వెంకటరావు అనుయాయులు అత్యధిక మెజారిటీతో గెలుపొందారు

గెలిచినవారు శ్రీ కాంగ్రెస్ రంగారావు మరొక వ్యక్తి సమైక్యతావాదులు ఓడినవారు వేర్పాటు వాదులని పోటీ సమైక్యత సమస్యపైనే జరిగినదని వార్త పేర్కొంటున్నది

ఎన్నికలలో విజయం సాధించినవారితో ఊరేగింపు తీశారు.

కావలెను

ఇంగ్లీషు మీడియంకు ఎస్ ఎస్ టి లేదా మంచి అనుభవంగల తెలుగు మరియు ఆంగ్లో ఇండియన్ మహిళ ఉపాధ్యాయినులు కావలెను సంప్రదించండి, హన్మాన్ అలీఖాన్ సర్వార్, కరస్పాండెంట్ అండ్ సెక్రటరి సి హెచ్ మెమోరియల్ పెర్సెవరెన్స్ స్కూల్ (ప్రభుత్వంచే గుర్తింపబడినది), వంశీ బాదీ జిల్లా, హైదరాబాదు

టెండరు ప్రకటన

డిప్యూటి డైరెక్టర్ అప్ అగ్రికల్చర్ కార్యాలయము, నిజామాబాదు

రెండు ప్రకటన

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోనూ, జిల్లాలోనూ ఎరువులు, విత్తనములు, మరియు పెస్టిసైడ్స్‌లను రవాణాచేయుటకు కాంట్రాక్టర్లను నియమించుటకు ఈ కార్యాలయ మందు సీలువేయబడిన టెండరు కోరబడుచున్నవి టెండరు ఆహ్వానించిన తేదీ నుండి ఒక సంవత్సరకాలము చెల్లుతుంది షరతులు మరియు నిబంధనలను డిప్యూటి డైరెక్టర్ అప్ అగ్రికల్చర్‌వారి కార్యాలయము నిజామాబాద్ నుండి పనిచేయు రోజులు నెలా ఉదయము 10-30 నుండి సాయంత్రము 5 గంటలవరకు పొందవచ్చును. టెండరు ఫారములు స్వయంగా గాని లేదాపోస్టుద్వారాగాని పొందవచ్చును. టెండరు సిద్ధపత్రములో డిప్యూటి డైరెక్టర్ అప్ అగ్రికల్చర్, నిజామాబాదు వారికి 20-7-73 నాడు సాయంత్రము 4 గంటలలోగా చేరవలసిన మరియు పత్రములపై పెద్ద అక్షరాలలో "టెండర్ ఫర్ ట్రాన్స్‌పోర్టు కంటాక్టర్" అని పేర్కొనాలి. టెండర్లు మరునటి రోజున ఉదయం 11 గంటలకు హాజరయ్యే టెండర్దారు లేదా వారి పతినిధుల సమక్షములో తెరువబడును.

టెండర్లన్నిటినీనిరాకరించుటకుడిప్యూటీ డైరెక్టర్ అప్ అగ్రికల్చర్ నిజామాబాద్ వారికి హక్కుగలదు. గుర్తింపుకలిగిన కంట్రాక్టర్లు ఎరువులు, విత్తనములు మరియు పెస్టిసైడ్స్‌లను కనీసం ఒక సంవత్సరకాలము రవాణా కాంట్రాక్టుకు బదులుగానట్లు నిర్ణీత పద్ధతిలో స్టాంపు సేవరుపై ఎగ్రిమెంటును సమర్పించవలయును.

డిప్యూటీ డైరెక్టర్ అప్ అగ్రికల్చర్
నిజామాబాద్.

DIPR & T—454/73

ధరల పెరుగుదల

(1వ పేజీ తరువాయి)

ప్రభుత్వానిదేనని వామపక్షపార్టీలుగొంతెత్తి విమర్శిస్తున్నాయి

వర్తకులను బలవంతం చేసి రూపాయకు కిలో బియ్యం అమ్మేట్టుగా చేయడానికై విజయవాడలో కమ్యూనిస్టు అనుయాయులైన యువజన సంఘ సభ్యులు ఉద్యమం సాగించారు

విద్యుచ్ఛక్తి కొరత

మాలు కొంతవల్ల వేసేత వస్త్రాంధర పెరిగిందికాని విద్యుచ్ఛక్తి కొరతవల్ల సిమెంటు ఉత్పత్తి తగ్గిపోయింది విద్యుచ్ఛక్తి కొరతకు అనావృష్టి కారణం సిమెంటు ధర విపరీతంగా పెరిగిపోయింది సంచి 28 రూపాయలకు కూడా విక్రయిస్తూ ఉండడంతో సిమెంటు సరఫరాను క్రమబద్ధం చేయడానికి ప్రభుత్వం కంటోలు ఉత్తర్వు కూడా జారీ చేయవలసి వచ్చింది

విషమ పలయం

ధాన్యాగారాలైన కృష్ణాగోదావరి జిల్లాలలోకూడా బియ్యం ధర మున్నెన్నడూ ఎరుగనంతగా పెరిగింది ఎరువులకు, విత్తనాలకు సస్యరక్షణ ఔషధాలకు చివరకు కూళ్ళకు పెద్దమొత్తంలో ధనం వ్యయంచేసి పండించిన ధాన్యంలో లెవీగా యిచ్చిన భాగానికి సరియైన ధర రాకపోకడంతో ఈలోటు పూడ్చుకోవడానికి గతు మిగతా ధాన్యాన్ని ఎక్కువధరకు విక్రయిస్తూ ఉండంతో ధర పెరిగిపోయింది చౌకధరకాణాలద్వారా లభించే బియ్యం ఏమూలకు సరిపోవకపోవడంతో అల్పాదాయవర్గాలవారు కూడా ఇబ్బందులో పడేశారు బియ్యం ఖరీదుచేయక తప్పని పరిస్థితి ఏర్పడి ధరమరింత పెరుగుతున్నది

